www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 17 డిసెంబరు 2022
5
పశ్చిమ గోదావరి

ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా చక్రవర్తి

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా ఆర్.చక్రవర్తి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ సస్పెండ్ కావడంతో సీనియర్ అసిస్టెంట్ జయలక్ష్మి ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె స్థానంలో ఆకివీడులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న చక్రవర్తికి మొగల్తూరు ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు అప్పగించారు.

పందేలకు సన్నద్ధం..!

సంక్రాంతికి పందెంరాయుళ్లు సిద్ధం
కోళ్లకు తర్ఫీదులో నిమగ్నం
గతేడాది పండుగ మూడు రోజుల్లో రూ.200 కోట్లకుపైనే బెట్టింగ్
పలు గ్రామాల్లో ఇప్పటి నుంచే మొదలైన పందేల జోరు..
పట్టని పోలీసులు
పందేలకు అడ్డుకట్టపై ప్రభుత్వం మౌనం
లెక్కల కోసమే బైండోవర్ కేసుల నమోదు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

సంక్రాంతి దగ్గర పడుతుండటంతో పందెంరాయుళ్లు కోడి పందేలకు సన్నద్ధమవుతున్నారు. పందెం పుంజులకు ఇప్పటి నుంచే జీడిపప్పు, పిస్తా, జొన్నలు, గంట్లు వంటి పౌష్టికాహారం అందించడంతోపాటు ఈత కొట్టిస్తూ పందేలకు సన్నద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ట్రయల్ రన్ తరహాలో ఇప్పటి నుంచే రెండు జిల్లాలవ్యాప్తంగా పలు గ్రామాల్లో కోడిపందేలు సాగుతున్నా పోలీసులు పెద్దగా పట్టించుకోని పరిస్థితి ఉంది. కోడి పందేలకు అడ్డుకట్ట వేయాలని జనం, సామాజికవేత్తలు మొర పెట్టుకుంటున్నా, కోర్టులు తీర్పులిచ్చినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రతియేటా సంక్రాంతి పండుగ మూడు రోజులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విచ్చలవిడిగా కోడిపందేలకు అనుమతులిచ్చేస్తున్నారు. కోర్టులకు లెక్కలు చూపించుకునేందుకు మాత్రం బరులను ధ్వంసం చేసి, బైండోవర్ కేసులు నమోదు చేసి పోలీసులు హడావుడి చేస్తున్నారు. గతేడాది సంక్రాంతి పండుగ మూడు రోజులు పందేలకు అనుమతివ్వడంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు 400 బరుల్లో కోడి పందేలు సాగాయి. బెట్టింగుల రూపంలో రూ.200 కోట్లకుపైగా చేతులు మారినట్లు అంచనా. పండుగ మూడు రోజులు రాత్రీ పగలు తేడా లేకుండా ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో పందేల జోరు సాగింది. బరుల ప్రాంతాలన్నీ జాతరను తలపించాయి. పలుచోట్ల తాజా, మాజీ ఎంఎల్‌ఎలే దగ్గరుండి పందేలను ప్రారంభించడం గమనార్హం. పందేలతోపాటు మూడుముక్కలాట, గుండాటకు సైతం అనుమతులివ్వడంతో పందేలు చూసేందుకు వెళ్లిన యువత వాటికి ఆకర్షితులై జేబులు గుల్ల చేసుకుంటున్న పరిస్థితి ఉంది. అయినప్పటికీ మూడు రోజులు పోలీసులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాల్లేవు. ఈ ఏడాది కూడా అదే తరహాలో పందేలు సాగించాలని బరుల నిర్వాహకులు ఇప్పటి నుంచే ఏర్పాట్లపై ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ఎవరికి ఎంత మామూళ్లు ఇవ్వాలి, ఎంతమంది వస్తారు, ఏర్పాట్లు ఏవిధంగా చేయాలనే అంశాలపై చర్చలు సైతం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే పందేలరాయుళ్లకు ఇప్పటి నుంచే హోటళ్లలో గదులు బుక్ చేస్తున్నట్లు సమాచారం. ప్రతియేటా బరులు ధ్వంసం చేస్తున్నట్లు, వేల సంఖ్యలో బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నా పందేలకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. కోర్టు ఆదేశాలను అమలు చేసి పందేలకు అడ్డుకట్ట వేయాలని జంతుప్రేమికులు, సామాజికవేత్తలు, జనం కోరుతున్నా పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ ఏడాదైనా పందేలకు అడ్డుకట్ట వేయాలని అంతా కోరుతున్నారు.

రాజకీయ నాయకుల కనుసన్నల్లో కోడి పందేలు

సంక్రాంతి పండుగకు ముందు నుంచే గ్రామాల్లో పందేల జోరు మొదలవుతోంది. గతంలో వీటిని అడ్డుకునేందుకు పోలీసులు దాడులు నిర్వహించేవారు. కొంతకాలంగా కోడిపందేలపై దాడులు తగ్గిపోయినట్లు చర్చ సాగుతోంది. దీనికి ప్రధాన కారణం రాజకీయ నాయకుల జోక్యమేనని చెప్పొచ్చు. ఎంఎల్‌ఎల ఇచ్చిన లేఖల ఆధారంగా ఎస్‌ఐల నియామకం సాగుతోంది. దీంతో ఎంఎల్‌ఎలు, వారి అనుచరులు చెప్పిన విధంగా పోలీసులు నడుచుకుంటున్న పరిస్థితి కన్పిస్తోంది. ఎక్కడైనా పందేలు జరుగుతున్నట్లు సమాచారం అంది పోలీసులు వెళ్లినా వాళ్లు మన పార్టీ కార్యకర్తలే పట్టించుకోవద్దని రాజకీయ నాయకుల నుంచి ఫోన్లు వచ్చేస్తున్నాయి. దీంతో పోలీసులు దాడులు చేయడం పూర్తిగా తగ్గించేశారు. పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పందేలపై దాడులు పెద్దగా లేకుండాపోయాయని బహిరంగంగానే చర్చ సాగుతోంది. పోలీసుల దాడులు తగ్గిపోవడంతో పందెంరాయుళ్లు రెచ్చిపోతున్నారు. దీంతో పండుగ మూడు రోజులే కాకుండా ఇప్పటి నుంచే గ్రామాల్లో పందేల జోరు సాగనుంది.

గృహ నిర్మాణాలపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

గృహ నిర్మాణాల్లో ప్రగతి సాధించాలి : కలెక్టర్

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

గృహ నిర్మాణాల్లో మెరుగైన ప్రగతి సాధించేందుకు అధికారులు సమన్వయంతో చురుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో గృహ నిర్మాణాలు, ప్రగతిపై ఎంపిడిఒలు, హౌసింగ్ శాఖ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో కలెక్టర్ భీమవరం నియోజకవర్గం స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష ద్వారా లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లేఔట్లలో క్షేత్రస్థాయిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించి గృహ నిర్మాణాలు ప్రగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు పలు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పూర్తి అవగాహన, సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులతో త్వరితగతిన గృహ నిర్మాణాలు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుత ప్రోగ్రెస్‌పై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బంది చురుగ్గా పనిచేసి తరువాత సమావేశానికి చక్కటి ప్రోగ్రెస్ చూపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు, హౌసింగ్ పీడీ కె.రామరాజు, ఇఇలు, డిఇలు, ఎఇలు, ఎంపిడిఒలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు ఇవ్వండి : జెసి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలోని కౌలు రైతులందరికీ వ్యవసాయ రుణాలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళి బ్యాంక్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లో వ్యవసాయ, ఉద్యానవన, ఆక్వా అనుబంధ రంగాల పంట రుణాలపై జాయింట్ కలెక్టర్ మురళి జిల్లాలోని వివిధ బ్యాంకుల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ - 2022, రబీ 2022 - 2023పై వ్యవసాయాధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎంత విస్తీర్ణంలో సాగు జరుగుతుందో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు తెలిపారు. అలాగే చెరకు, మొక్కజొన్న, అరటి, కూరగాయలు, మామిడి, కొబ్బరి తదితర వాణిజ్య పంటలు ఎంత మేర విస్తీర్ణంలో వేసారో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దుర్గేష్‌ను అడిగారు. ఆక్వా రంగానికి సంబంధించి చేపలు, రొయ్యలు పండించే ఎకరం చెరువుకు ఎంత రుణం అందిస్తున్నారన్నదానిపై చర్చించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం, గేదెలకు ఇస్తున్న రుణాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిఒ రవికుమార్, డిసిసిబి సిఇఒ శ్రీదేవి, ఎల్‌డిఎం వెంకటరమణ, పశుసంవర్ధక శాఖ అధికారి, మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి దుర్గేష్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ మురళి

బిజెపివి అవకాశవాద రాజకీయాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని, ప్రత్యేక హోదా ఇవ్వకుండా అవకాసవాదంగా వ్యవహరిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం విమర్శించారు. పోలవరం నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై బిజెపి ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం విభజన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా చేసిన చట్టాలను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కుతోందన్నారు. విభజన చట్టంలోని హామీలను అమలుచేయడానికి బిజెపి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తోందన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ, విశాఖ, తిరుపతిలో విమానాశ్రయాలు, నెల్లూరులో భారీ ఓడరేవు, విశాఖలో రైల్వే జోన్, విశాఖ, విజయవాడలో మెట్రో రైలు నిర్మాణం, చెన్నయ్ నుంచి విశాఖ వరకూ ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణం వంటి హామీలను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజధాని నిర్మాణానికి రూ.45 వేల కోట్లు ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలేదన్నారు. విభజన హామీలు ఆంధ్రప్రదేశ్ హక్కు అని, వాటిని అమలుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐక్య ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు పోరాడాలని పిలుపునిచ్చారు.

ఇళ్ల నిర్మాణ ఖర్చు ప్రభుత్వమే భరించాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

జిల్లాలో జగనన్న కాలనీల్లో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ ఖర్చులు ప్రజలకు మరింత భారంగా మారుతున్నాయని, వాటిని ప్రభుత్వమే భరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో బలరాం మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి ఎంత ఖర్చయినా పూర్తిచేసి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీల్లో ఇప్పటికీ సరైన సదుపాయాలు కల్పించలేదన్నారు. మరోవైపు పట్టణాల్లో నిర్మించిన టిడ్కో గృహాలు, కాలనీల్లో స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, తాగునీరు వంటి సదుపాయాలు వెంటనే కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మాండూస్ తుపాను వల్ల రైతాంగం నష్టపోయిందని రంగు, తేమతో సంబంధం లేకుండా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్, చింతకాయల బాబూరావు, బి.వాసుదేవరావు, కర్రి నాగేశ్వరరావు, పివి.ప్రతాప్, డి.కళ్యాణి, కౌరు పెద్దిరాజు, జిల్లా కమిటీ సభ్యులు కె.రాజారామ్మోహన్ రాయ్, జుత్తిగ నరసింహమూర్తి, ఎ.అజయ్‌కుమారి, జక్కంశెట్టి సత్యనారాయణ, గొర్ల రామకృష్ణ, కె.తవిటినాయుడు, బాతిరెడ్డి జార్జి, ముచ్చర్ల త్రిమూర్తులు, ఎం.వైకుంఠరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం

సేవా దృక్పథంతో మెలగాలి : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

పిల్లల జీవితాలను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల కంటే గురువుల పాత్ర ఎంతో ఉందని సబ్ కలెక్టర్ కన్నెగంటి సూర్య తేజ అన్నారు. శుక్రవారం నరసాపురం రాయపేట ఆర్క్యావ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రియేటివ్ ఎగ్జిబిషన్‌ను సబ్ కలెక్టర్ సూర్యతేజ ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో అందరికంటే ఎక్కువ గౌరవం ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు. విద్యార్థుల మానసిక వికాసంలో గురువుల పాత్ర అత్యంత కీలకమన్నారు. పాధ్యాయులు నేర్పిన పాఠాలు, విద్యాబుద్ధులే తనను ఈ స్థాయికి తీసుకొచ్చాయని బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ప్రదర్శనలో బాగంగా సృజనాత్మకతతో తయారు చేసిన వివిధ వస్తువులను విక్రయించి, అందులో వచ్చిన మొత్తాన్ని వివిధ సేవా కార్యక్రమాలకు వినియోగించడం గొప్ప విషయమన్నారు. ఇది చిన్నారుల్లో సేవాభావాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో ముచ్చటించారు. కార్యక్రమంలో ఆర్కవ్ స్కూల్ కరస్పాండెంట్ కొమ్మూరి వాణి, ప్రిన్సిపల్ వాణి, సబ్ కలెక్టర్ సిసి విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

చిన్నారులతో ముచ్చటిస్తున్న సబ్ కలెక్టర్ ఎం సూర్య తేజ

అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో అంబులెన్స్‌ల రవాణాకు నిర్ణయించిన ఛార్జీల కంటే అదనంగా వసూలు చేసిన అంబులెన్స్‌ల యజమానులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో అంబులెన్స్‌ల ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీల నిర్ధారణపై ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అదనం ఛార్జీలు వసూలు చేసిన అంబులెన్స్ యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. అంబులెన్సులు ఏ ఆసుపత్రిలో ఎన్ని పెట్టాలో, ఏ ఆసుపత్రిలో ఏ అంబులెన్స్ ఉండాలో ట్యాగ్ చేయాలని డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్‌ను ఆదేశించారు. జిల్లాలో కొంతమంది అంబులెన్స్ యజమానులు ఇష్టం వచ్చినట్లు డబ్బులు వసూలు చేస్తున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ టి.ఉమామహేశ్వరరావు, నరసాపురం డిఎస్‌పి కె.రవి మనోహర చారి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు

ప్రజాశక్తి - పెనుగొండ

పెనుగొండ పరిధి గుబ్బలవారి వీధిలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఎ చెరుకువాడ రంగనాథరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హులకు కొత్తగా ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని, ఇళ్ల స్థలాలు మంజూరైన వారు నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. అనంతరం నాలుగు లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎంఎల్‌ఎ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీరంగనాథరాజు

సామ్యవాద ప్రేమికుడు కొత్తలంక రామబ్రహ్మం

నేడు సంస్మరణ సందర్భంగా

1948 నుంచి 1952 వరకు సాగిన వీర తెలంగాణ ప్రజా పోరాటం సందర్భంగా ఎందరో యువకిశోరాలు కమ్యూనిస్టు పార్టీ కోసం కొరియర్‌గా పని చేసి నేతలను కాపాడుకున్నారు. వారిలో ఒకరు పాలకొల్లు మండలం కాపవరానికి చెందిన కొత్తలంక రామబ్రహ్మం. చిన్న వయస్సులోనే కమ్యూనిస్టు పార్టీ సేవలకు, ఆశయాలకు ఆకర్షితులై అత్యంత గడ్డు రోజుల్లో ప్రాణాలకు తెగించి, పార్టీ కోసం చురుగ్గా పని చేశారు.

నరసాపురం తాలుకా బ్రిటీష్ కాలంలోనే సాతంత్రోద్యమం బలంగా సాగిన ప్రాంతం. పాలకొల్లు, జిన్నూరు, పోడూరు, కవిటం, కాపవరం, వాలమర్రు, కొమ్ముచిక్కాల, పోలవరం, అరటకట్ల, భగ్గేశ్వరం, లంకలకోడేరు, చింతపర్రు, దగ్గులూరు తదితర గ్రామాలన్నీ స్వాతంత్ర సాధనకు సాగిన పోరాటంలో ముందున్నాయి. అనంతరం సమ సమాజం, శ్రమజీవుల హక్కుల కోసం పోరు సల్పాయి. ఆ ప్రాంత నాయకునిగా పార్టీ అభివృద్ధే తన జీవిత పరమార్థంగా అత్యున్నత చైతన్యంతో రామబ్రహ్మం ముందుకు సాగారు. శ్రామికజనావాళికి ఆత్మబంధువు.. రామబ్రహ్మం. ఆయన జీవిత యానం నేటి తరానికి మార్గదర్శకం. వెయ్యి కళ్లతో ఎక్కడ, ఎవరికి ఏ కష్టమొచ్చినా కని పెట్టుకుని ఉంటూ వారిని ఆదుకునేవారు. విరామం, విశ్రాంతి ఎరుగని జీవితంతో ఆరోగ్య సమస్యలు వచ్చాయి. ఇంటి దగ్గర స్వర్ణకారునిగా ఆగ్రామంలోని ప్రజలకు చిన్న చిన్న బంగారు నగలు చేస్తూ కుటుంబ పోషణ సాగించే వారు. మరోపక్క పార్టీ కార్యక్రమాల బాధ్యత. వెన్నుకు సంబంధించి తీవ్ర సమస్యతో పార్టీ జోక్యంతో శస్త్రచికిత్స చేయించుకుని కోలుకున్నారు. అనంతరం భార్య రామాయమ్మ సహాయంతో చిన్నచిన్న బంగారపు నగలు చేసేవారు. కొన్నాళ్లకు నెమ్మదిగా సైకిల్‌పై పాలకొల్లు పార్టీ ఆఫీసుకు వచ్చి కార్యక్రమాలు తెలుసుకునేవారు. ఈ నెల ఏడో తేదీన వయోభారంతో కన్నుమూశారు.

రామబ్రహ్మం రామాయమ్మ దంపతులకు ఐదుగురు బిడ్డలు. ముగ్గురు కుమారులు. ఇద్దరు కుమార్తెలు. కుటుంబమంతా తల్లిదండ్రుల వారసత్వంతో ప్రజా ఉద్యమాలను అభిమానిస్తూ అభ్యుదయవాదులుగా, ఆదర్శ శ్రామికులుగా జీవిస్తున్నారు. శ్రామికరాజ్యం, సమసమాజం స్థాపనకు శ్రమజీవుల సౌభాగ్యం కోసం నిరంతర కృషే రామబ్రహ్మం, రామాయమ్మలకు ఘన నివాళి.

- అల్లూరి మన్మోహిని

ఆదర్శ ప్రజా నాయకుడు రామబ్రహ్మం

పార్టీపై నిర్బంధకాలంలో నాయకులను, పార్టీ రహస్యాలను కాపాడటంలో, పార్టీ నిర్ణయాలను, సమాచారాన్ని ఇతర ప్రాంతాలకు క్షేమంగా చేరవేయడానికి ప్రాణాలకు తెగించి ధైర్యంగా కొరియర్‌గా పని చేసిన ధీరుడు రామబ్రహ్మం. వ్యవసాయ కార్మిక ఉద్యమ నాయకునిగా, సిపిఎం నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన ఆదర్శ ప్రజా నాయకులు. సాధారణ కుటుంబమైనా తనకు వస్తున్నా వృద్ధాప్య పెన్షన్ నుంచి ప్రతినెలా పార్టీకి రూ.500 విరాళంగా అందించి అంకితభావం ప్రదర్శించిన త్యాగశీలి. భార్య రామాయమ్మ కూడా పార్టీ సభ్యురాలిగా, మహిళా సంఘం కార్యకర్తగా పార్టీ కార్యకర్తలను, నాయకులను ఎంతగానో అభిమానించి ఆదరించేవారు. రామబ్రహ్మంకు విప్లవ జోహర్లు.

- బి.బలరాం,
సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి

ఏ కార్యక్రమానికైనా సైకిల్‌పైనే..

రామబ్రహ్మం స్వగ్రామం కాపవరం నుండి పాలకొల్లు ఏకార్యక్రమానికైనా సైకిల్‌పైనే రాకపోకలు సాగించేవారు. మహిళాసంఘం కార్యక్రమాలకు ఆయన భార్య రామాయమ్మ రావాలంటే తనకున్న చిన్న మోపెడ్‌పై తీసుకొచ్చేవారు. చాలా సందర్భాల్లో ఒంటరిగానే పార్టీ, సంఘం ఇచ్చిన బాధ్యతలను పట్టుదలగా సైనికునిలా పని చేసేవారు. కూలిరేట్ల ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించారు. అప్పుడు ఆయన ఆనందం పట్టలేకపోయారు. జిల్లా ఉద్యమ నిర్మాత ఉద్దరాజు రామం స్వగ్రామం వాలమర్రు, ఈయన గ్రామం కాపవరం పక్కపక్కనే కావడం విశేషం. గ్రామంలో ఈయన సామాజిక తరగతి ప్రజలు తక్కువ మందైనా కమ్యూనిస్టుగా, వ్యవసాయకార్మిక సంఘం నాయకునిగా ప్రజా సమస్యలపై పనిచేసే నాయకునిగా అందరి హృదయాల్లోనూ నిలిచారు. అత్యంతసౌమ్యునిగా మృదుభాషిగా పేరొందారు. ఎంతటి వారికైనా మరణం అనివార్యం.. అయితే ఆశయాలు మాత్రం అజరామరం. రామబ్రహ్మం జీవితం అందుకు తార్కాణం.

- ఎ.రవి,
సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి

యానాది కుటుంబాలకు బాసటగా నిలవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

తణుకు డంపింగ్ యార్డును ఆనుకుని గుడారాల్లో నివసిస్తున్న యానాది కుటుంబాలకు బాసటగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో యానాది కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారి అందరికీ ఆధార్, రేషన్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డు వచ్చిన తర్వాత పథకాలన్నీ వారికి అందించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో గుర్తించిన స్వచ్ఛంద సంస్థల ద్వారా వారికి కౌన్సెలింగ్ ఇప్పించి చదువుకోవడం ద్వారా ఎలా అభివృద్ధి చెందొచ్చో, ఎలా మంచిగా జీవించొచ్చో వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం వారు చేస్తున్న పనిని మానేసే విధంగా నచ్చచెబుతూ వారి పిల్లలను బడికి పంపించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. హాస్టల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వారికి వైద్య పరీక్షలు చేయించాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. వారికి ట్రై సైకిల్ సరఫరా చేయాలన్నారు. సమావేశంలో డిఎల్‌డిఒ కెసిహెచ్ అప్పారావు, ఐసిడిఎస్ పీడీ బి.సుజాత రాణి, తణుకు తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

పండుగప్ప.. ధర గొప్ప

ఎన్నడూలేని విధంగా పెరిగిన ధర - రైతుల్లో ఆనందం

ప్రజాశక్తి - మొగల్తూరు

పండుగప్ప చేప పేరు చెబితే చాలు మాంసాహారప్రియులకు నోరూరుతుంది. ఈ చేప రుచిలో మేటి. పండుగప్పకు పట్టణ ప్రాంతాల్లో గిరాకీ ఎక్కువ. అయితే కొద్ది రోజులుగా ఈ చేప మార్కెట్లో పది సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా ధర పలుకుతోంది. అయితే ఎంత ధర ఉన్నా ఈ చేపలు కొనేందుకు మాంసాహార ప్రియులు మక్కువ చూపుతున్నారు.

తగ్గిన సాగు..

జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం, యలమంచిలి, భీమవరం, ఆకివీడు, కాళ్ల మండలాల్లో ఉప్పుటేరు సమీపంలోని చెరువుల్లో గతంలో సుమారు 1500 ఎకరాల్లో రైతులు పండుగప్ప చేపలను సాగు చేసేవారు. వీటి సాగు కాలపరిమితి 18 నెలల నుంచి రెండు సంవత్సరాల వరకూ ఉంటుంది. మూడు సంవత్సరాల కిందట వచ్చిన కోవిడ్ ప్రభావం మార్కెట్‌పై పడి కోలుకోలేని దెబ్బతీసింది. దీంతో ధర పతనం కావడంతో పండుగప్ప సాగు చేసిన రైతులు లక్షల్లో నష్టాలను చూశారు. ఈ ప్రభావంతో సంవత్సరంన్నర కాలంగా రైతులు వీటిని సాగు చేసేందుకు ఆసక్తి చూపలేదు. మరలా నాలుగైదు నెలల నుంచి కొంతమంది రైతులు పండుగప్ప సాగు చేపట్టారు. వాటి పట్టుబడికి మరో సంవత్సరం వేచి చూడాల్సి ఉంది. ప్రస్తుతం పట్టుబడికి సిద్ధంగా ఉన్న చెరువులు సుమారు 100 ఎకరాలు ఉన్నాయి.

పెరిగిన డిమాండ్..

పండుగప్ప చేపలు చెన్నయ్, పశ్చిమబెంగాల్, హైదరాబాద్ వంటి నగరాలకు ఎగుమతవుతాయి. వీటిలభ్యత తగ్గడంతో డిమాండ్ పెరిగింది. లాక్‌డౌన్‌కు ముందు కిలో రూ.470లకు విక్రయించేవారు. లాక్‌డౌన్ సమయంలో వీటి ధర కిలో రూ.240లకు తగ్గింది. ప్రస్తుతం రెండు కిలోల బరువు పెరిగిన పండుగప్ప చేపలకు కిలో రూ.520, మూడు కిలోలు ఆపై బరువున్న చేపలకు రూ.550, ఐదు కిలోలు ఆపై బరువు పెరిగిన చేపలకు రూ.570లకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రస్తుతం పట్టుబడికి సిద్ధంగా ఉన్న రైతులు లాభాల బాట పడుతున్నారు.

పండుగప్ప చేపలు పడుతున్న రైతులు



2కె రన్‌ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ నెల 18వ తేదీ ఉదయం పట్టణంలోని గాంధీ బొమ్మల సెంటర్ వద్ద జరిగే 2కె రన్, సేవ్ ద చైల్డ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు ఆకాశంలో సగం అని చెప్పుకోడానికి బాగుందని, కానీ వారిపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పిలుపు ఇచ్చారు.

హాజరు కానున్న ప్రముఖ మహిళలు

ఈ సదస్సులో మోటివేటర్ స్పీకర్ డాక్టర్ అనంతలక్ష్మి, వాయిస్ ఆఫ్ భారత్ వరలక్ష్మి అడపా, ప్రముఖ గాయకురాలు మధుప్రియ, న్యూస్ రీడర్ స్వప్న సుందరి, పుష్ప ఫేం సింగర్ మౌనిక పాల్గొనున్నారు. చెన్నయ్ నుంచి శివమణి విన్యాసాలు, మణిపూర్ టీం అద్భుత విన్యాసాలు నిమ్మల రామానాయుడు ఏర్పాటు చేశారు.

కొత్త పింఛనుదారుల పత్రాలు పరిశీలన

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని వద్దిపర్రు గ్రామ సచివాలయం పరిధిలోని వద్దిపర్రు, రావిపాడు గ్రామాల్లో ఎంపికైన నూతన పింఛనుదారుల సర్టిఫికెట్లను శుక్రవారం ఎంఇఒ ఎఎస్‌కెవి.ప్రేమజ్యోతి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్, ఎంపిటిసి విప్పర్తి శారదా చిట్టిబాబు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ టి.దుర్గా భవాని, పంచాయతీ కార్యదర్శి కె.సుజాత పాల్గొన్నారు.

ఘనంగా విజయ్ దివస్ వేడుకలు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులోని జివిఎస్‌విఆర్‌ఎం మున్సిపల్ పాఠశాలలో విజయ్ దివస్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిఐ అఖిల్ జామ మాట్లాడుతూ డిసెంబరు 16న భారత సాయుధ దళాలు, అనుభవజ్ఞులు, పౌరులు విద్యార్థులతో సహా తమ సైనికుల త్యాగాలకు నివాళులర్పించి, స్మరించుకునే రోజు విజయ్ దివస్ అన్నారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్తాన్‌పై భారత్ సాధించిన చారిత్రాత్మక సైనిక విజయాన్ని విజయ్ దివస్‌గా జరుపుకుంటారన్నారు. అనంతరం వీర సైనికులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం.రాయపూడి భవానీప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి రిషిని అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రిషి ఎంపిక

ప్రజాశక్తి - ఆచంట

కొడమంచిలి జిల్లా పరిషత్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి కోట రిషి అండర్ -17 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు దొమ్మేటి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా కోట రిషిని సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొడమంచిలి నుంచి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తరుపున రాష్ట్ర స్థాయి పోటీలకు రిషి ఎంపికవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయిలో కొడమంచిలి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిలుకూరి నరేంద్ర, పోలిశెట్టి వనమరాజు, వైసిపి ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

'జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి'

ప్రజాశక్తి - ఆచంట

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందస్తు పుట్టినరోజు స్వర్ణోత్సవ వేడుకలు శేషమ్మచెరువు గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధిలో తనదైన శైలిలో ముందుకు దూసుకెళ్తున్నారని కొనియాడారు. ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జక్కంశెట్టి శ్రీరాములు, రైతులు ఇళ్ల తేజ శ్రీనివాస్, వెంద్ర సత్యనారాయణ, కోళ్ల రామకృష్ణ, జక్కంశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

లక్ష్మిసుందరీబాయ్‌కు సత్కారం

ప్రజాశక్తి - తణుకు రూరల్

సాయుధ దళాల పతాక దినోత్సవం 2020-2021 పతాక నిధికి నిధుల సేకరణలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం పొందడానికి కృషి చేసిన ఎస్‌కెఎస్‌డి కళాశాలకు చెందిన ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ యు.లక్ష్మీసుందరీబాయ్‌ని కలెక్టర్ సత్కరించారు. అలంపురంలోని టిబిఆర్ సైనిక్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన 51వ విజయ్‌దివస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ మాట్లాడుతూ డిసెంబర్ 16వ తేదీ 1971న జరిగిన ఇండియా, పాకిస్థాన్ యుద్ధంలో విజయం సాధించిన రోజును విజయ్‌దివస్‌గా నిర్వహించుకుంటున్నామన్నారు. సైనికుల త్యాగాలకు నివాళులర్పించి స్మరించుకునే రోజు విజయ్‌దివస్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకటకృష్ణారావు, కళాశాల పరిపాలనాధికారి డాక్టర్ డి.సుబ్బారావు, విద్యార్థినులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

నేటి నుంచి శృంగవృక్షం రైల్వే గేటు మూసివేత

ప్రజాశక్తి - పాలకోడేరు

పాలకొల్లు నుంచి భీమవరం వెళ్లే హైవే రోడ్డుపై శృంగవృక్షం వద్ద రైల్వే ట్రాక్‌పై ఉన్న గేటుకు మరమ్మతులు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ ఈ నెల 17 శనివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి 18వ తేదీ ఆదివారం సాయంత్రం ఏడు గంటల వరకు రైల్వేగేటు మూసి వేయనున్నారు. ప్రయాణికులు, వాహనదారులు గుర్తించి పాలకొల్లు - భీమవరం వెళ్లేవారు మత్స్యపురి రోడ్డు మీదుగా గాని, నవుడూరు, పాలకోడేరు మీదుగాగాని వెళ్లాలని రైల్వే అధికారులు సూచించారు. భీమవరం నుంచి పాలకొల్లు వెళ్లేవారు వేంద్ర మీదుగా నవుడూరు, వీరవాసరం మీదుగా పాలకొల్లు వెళ్లాలని సూచించారు.

జనసేన గ్రామ అధ్యక్షుల ఎన్నిక

ప్రజాశక్తి - కాళ్ల

మాలవానితిప్ప, ఆనందపురం, లక్ష్మీ నరసింహపురం గ్రామాల్లో జనసేన గ్రామ అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు, కాళ్ల మండల అధ్యక్షులు ఏరుబండి రామాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం మాలవానితిప్ప గోగితిప్ప, ఆనందపురం, మేకలదిబ్బ, లక్ష్మీ నరసింహపురం గ్రామాల జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. మాలవానితిప్ప, గోగితిప్ప గ్రామ అధ్యక్షులుగా తిరుమాని మధుబాబు, ఆనందపురం, మేకలదిబ్బ గ్రామ అధ్యక్షులుగా తిరుమాని అశోక్ కుమార్, లక్ష్మీ నరసింహపురం గ్రామ అధ్యక్షులుగా తానింకి నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జుత్తుగ నాగరాజు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌ను అధికారంలోకి తేవడానికి అందరం కలిసి కృషి చేస్తామన్నారు.

నేరాలు - ఘోరాలు

యువకుని అదృశ్యంపై కేసు

ఉండి :యువకుని అదృశ్యంపై ఉండి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉండి గ్రామానికి చెందిన అట్టాడ రాంబాబు చికెట్ మంచూరియా దుకాణం నడుపుతున్నాడు. అతని కుమారుడు హేమంత్ వాసుకుమార్ దుకాణంలో రాంబాబుకు చేదోడువాదోడుగా ఉండేవాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం నుంచి హేమంత్ కనిపించడంలేదు. దీంతో రాంబాబు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లల్లో వెతికారు. అయినా హేమంత్ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో హేమంత్ వాసుకుమార్ తల్లి అట్టాడ కనకమహాలక్ష్మి ఉండి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఉండి ఎఎస్‌ఐ అడబాల శ్రీనివాసరావు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

సేవ చేస్తూ.. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తా..

మాజీ ఎంఎల్‌ఎ వేటుకూరి వెంకట శివరామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి నియోజకవర్గంలో శివ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ.. టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తానని ఉండి మాజీ ఎంఎల్‌ఎ వేటుకూరి వెంకట శివరామరాజు తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంఎల్‌ఎ శివరామరాజు విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. 2014 నుంచి 2019 వరకూ తాను ఎంఎల్‌ఎగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఓ వైపు ఎంఎల్‌ఎగా మరోవైపు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజలకు సేవలందించామని తెలిపారు. అంతకుముందు ప్రతిపక్ష ఎంఎల్‌ఎగా ఉండి ప్రజా సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. అప్పట్లో సిఎం చంద్రబాబును ఒప్పించి ఆక్వా సాగుకు 24 గంటలూ విద్యుత్తు సబ్సిడీ సౌకర్యం తీసుకురావడంతో ఆక్వాసాగు అభివృద్ధి చెందినట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేశామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అప్రోచ్ రోడ్లు నిర్మించామని, గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా దాతల సహకారంతో సుజల వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉండి నియోజకవర్గంలో రెండుసార్లు ఎంఎల్‌ఎగా గెలుపొందడంతో పాటు 2019 ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా దాదాపు క్యాంపెయిన్ చేస్తుండగానే పార్టీ ఆదేశాల మేరకు 2019లో ప్రత్యేక పరిస్థితుల్లో ఎంపీగా పోటీ చేసి ఓటమి చెందానని తెలిపారు. ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పుట్టినరోజు జరుపుకోవాలని, తన భాగస్వామ్యం కావాలని కోరారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు సాగిరాజు సాంబశివరాజు, వెంకటేశ్వరరాజు, తోట ఫణిబాబు, నౌకట్ల రామారావు, రవిబాబు పాల్గొన్నారు.

ఉండి: మాజీ ఎంఎల్‌ఎ శివకు శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు

ఘనంగా మాజీ ఎంఎల్‌ఎ శివ పుట్టినరోజు

ఉండి: రాష్ట్రంలోనే ఉండి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన మాజీ ఎంఎల్‌ఎ వేటుకూరి వెంకట శివరామరాజు పుట్టినరోజు వేడుకలు భీమవరంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేసి కార్యకర్తలు, నాయకులు, అభిమాన ులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని నింపుకున్నానని తెలిపారు. ఇంతమంది అభిమానుల నడుమ తన జన్మ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం తనకెంతో ఆనందాన్నిచ్చిందన్నారు. ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలు మరువలేనివన్నారు. ఎంఎల్‌ఎ ఉండి నియోజకవర్గాన్ని సంపూర్ణ అభివద్ధి చేసిన ఘనత తమకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, బ్రహ్మరెడ్డి, పొత్తూరి వెంకటేశ్వరరాజు, మండల మాజీ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాపు సంక్షేమసేన మండల అధ్యక్షులుగా బాలాజీ

ప్రజాశక్తి - మొగల్తూరు

కాపు సంక్షేమసేన మొగల్తూరు మండల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులుగా కందులపాటి బాలాజీ, ముక్కు గిరి నియమితులయ్యారు. కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్య, నరసాపురం నియోజకవర్గ కన్వీనర్ వలవల నాని నియామక పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

విష్ణు ఇంజినీరింగ్ కళాశాలకు ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ విష్ణు మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యలో ఉన్నత ప్రమాణాలు సాధించినందుకుగాను ఇంజి నీరింగ్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు అందజేశారని కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ అవార్డును చెన్నయ్‌లోని ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) నిర్వహించిన 37వ ఇండియన్ ఇంజినీరింగ్ కాంగ్రెస్‌లో తమిళనాడు విద్యాశాఖా మంత్రి అన్బిల్ మహేష్ పోయమొళి చేతులమీదుగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరాజు, డీన్ వివిఆర్.మహేశ్వరరావు సంయుక్తంగా అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్

మహిమ మినిస్ట్రీలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఉండి

మహదేవపట్నం గ్రామంలోని మహిమ మినిస్ట్రీలో శుక్రవారం బ్రదర్ జాన్‌పాల్ అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ బ్రదర్ జాన్ పాల్ క్రిస్మస్ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం వైసిపి నాయకులు గుత్తుల వెంకటకృష్ణ, బాలం తులసి, బొక్కా శ్రీనివాస్, గుడాల శ్రీను, వీరవల్లి శ్రీను, వర్ధనపు పోలు రాజు మాట్లాడారు. అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

మదర్ థెరిస్సా సంస్థ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - తణుకురూరల్

మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని సేవాస్తంభ్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విక్టర్‌బాబు కొనియాడారు. శుక్రవారం మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తణుకులోని జిఎస్‌సి హోమ్‌లోని విద్యార్థుల కోసం ఎం.విజయ ఆర్థిక సాయంతో 70 కేజీల బియ్యాన్ని అందజేశారు.

పాలకొల్లులోనూ సెక్షన్ 30 అమలు

ప్రజాశక్తి - పాలకొల్లు

జిల్లాలోని అన్ని ప్రాంతాలతో పాటు పాలకొల్లు పట్టణంలో కూడా సెక్షన్ 30 ఇండియన్ పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని పాలకొల్లు పట్టణ సిఐ షేక్ అఖిల్ చెప్పారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు సెక్షన్ 30 గత నెల 30వ తేదీ నుంచి డిసెంబర్ 31 వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. దీని ప్రకారం ఎవరు సభలు, సమావేశాలు నిర్వహించరాదని, మైక్‌లు పెట్టరాదని హెచ్చరించారు.

మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థ విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - పెనుమంట్ర

అగ్రిసెట్-2022లో ఉత్తమ ప్రతిభ కనపరచి అగ్రికల్చరల్ బిఎస్‌సి ప్రవేశానికి తమ విద్యార్థులు అర్హత సాధించినట్లు మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ ఎడిఆర్, ప్రిన్సిపల్ డాక్టర్ జి.జోగినాయుడు తెలిపారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అక్టోబర్ పదో తేదీన రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అగ్రిసెట్-2022లో 36 మంది విద్యార్థుల్లో తమ సంస్థలో పాలిటెక్నిక్‌కు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచి అగ్రికల్చరల్ బిఎస్‌సి ప్రవేశానికి అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను అభినందించారు. అగ్రికల్చరల్ బిఎస్‌సి ప్రవేశాల నిమిత్తం వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయమైన లాం ఫారంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అగ్రిసెట్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 14వ ర్యాంక్ సాధించిన శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం రేగిడి గ్రామానికి చెందిన జి.వెంకటలక్ష్మి, 36వ ర్యాంక్ సాధించిన అనకాపల్లి జిల్లా చోడవరం మండలం చాకిపల్లి గ్రామానికి చెందిన పి.అఖిల, 66వ ర్యాంక్ సాధించిన శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం సోద గ్రామానికి చెందిన జి.రాజేశ్వరి, 67వ ర్యాంక్ సాధించిన శ్రీకాకుళం జిల్లా వంగర మండలం సీతాదేవిపురం గ్రామానికి చెందిన పి.ప్రశాంతి, 115వ ర్యాంక్ సాధించిన శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం వాసుదేవపురం గ్రామానికి చెందిన ఎం.మానస, 141వ ర్యాంక్ సాధించిన కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం బెల్లంపూడి తడలవారిపాలేనికి చెందిన టి.ధనరేఖ, 173వ ర్యాంకు సాధించిన విజయనగరం జిల్లా పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన కె.అంజని, 176వ ర్యాంక్ సాధించిన కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం గ్రామానికి చెందిన ఎం.మెర్సీఎవాంజిలిన్, 238వ ర్యాంక్ సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం పెనుమర్రు గ్రామానికి చెందిన టి.లక్ష్మీనరసింహ అగ్రికల్చరల్ బిఎస్‌సిలో సీట్లు సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలైన బాపట్ల, నైరా, రాజమండ్రి, ఉదయగిరి గుర్తింపు పొందిన ప్రయివేట్ కళాశాలల్లో సీట్లు పొందినట్లు తెలిపారు. వివిధ కళాశాలల్లో అగ్రికల్చరల్ బిఎస్సిలో సీట్లు సాధించిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కెఎం దక్షిణామూర్తి, అకడమిక్ వ్యవహారాల ఇన్‌ఛార్జి డాక్టర్ వై.సతీష్, వ్యవసాయ పాలిటెక్నిక్ బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

జగనన్న శాశ్వత భూ హక్కుపై గ్రామసభ

ప్రజాశక్తి - పెనుమంట్ర

రైతుల వద్ద ఉన్న పాస్ పుస్తకాల్లో అడంగల్ మార్పు చేర్పులకు జగనన్న శాశ్వత భుహక్కు, భూ రక్ష పథకం దోహదపడుతుందని తహశీల్దార్ దండు వెంకట సత్య సూర్య అశోక్ వర్మ అన్నారు. మండలంలోని పొలమూరు, మాముడూరు, సోమరాజు, ఇల్లింద్రపర్రు గ్రామాల్లో రెవెన్యూ ఆధ్వర్యంలో జగనన్న శాశ్వత భుహక్కు, భూ రక్ష పథకంపై శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పొలంమూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఆర్‌ఐ వై.అప్పారావు మాట్లాడుతూ యజమానికి తన స్థలాన్ని నమోదు చేసుకునేందుకు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, దస్తావేజు జిరాక్స్, పాస్ పుస్తకం జిరాక్స్, యజమాని ఫొటో, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా క్షేత్రస్థాయి సిబ్బందికి అందించాలన్నారు. రీ సర్వేలో ఆధునీకరణ పద్ధతిలో నమోదు చేయడం వల్ల రానున్న రోజుల్లో యజమానికి ఎటువంటి సమస్యలు ఉండవని చెప్పారు. గ్రామ విస్తీర్ణం బట్టి రోజుకు 15 ఎకరాలు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలమూరు సర్పంచి కాకర రాజేశ్వరరావు, ఉప సర్పంచి కలిదిండి భాస్కర సత్యనారాయణరాజు (దినేష్ రాజు), సొసైటీ అధ్యక్షులు కలిదిండి సుబ్రహ్మణ్యంరాజు, ఇన్‌ఛార్జి కార్యదర్శి ఎస్.మోహన్‌రావు, ఎంపిటిసి సభ్యులు మాచిరెడ్డి నాగదుర్గ, పి.నరసింహరావు, విఆర్‌ఒ డి.శ్రీనివాసరావు, విలేజ్ సర్వేయర్ కోట మధుబాబు, ఎ.బేబి, మాముడూరు సర్పంచి గూడూరి దేవేంద్రుడు, సోమరాజు ఇల్లింద్రపర్రు సర్పంచి వనుం సూర్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ కె.ఏలియమ్మ, సిఎస్‌ఆర్‌ఐ పోతురాజు, పలు గ్రామాల విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, మాముడూరు పంచాయతీ కార్యదర్శి నూకల సూర్యనారాయణ, విలేజ్ సర్వేయర్ విజయ దుర్గ, సోమరాజు ఇల్లింద్రపర్రు పంచాయతీ కార్యదర్శి ఎస్.మోహన్‌రావు, విలేజ్ సర్వేయర్ మండేపూడి వినయ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై.అప్పారావు

ఎఎన్‌యు సెమిస్టర్ ఫలితాల్లో 'సూర్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నరసాపురం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో నరసాపురం పట్టణంలో శ్రీసూర్య కళాశాల విద్యార్థులు ప్రథమస్థానంతో పాటు యూనివర్సిటీ మొదటి ఐదు స్థానాలు కైవసం చేసుకొని కళాశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కడలి భాగ్యలక్ష్మి, అద్దంకి పల్లవి, మల్లాడి శ్రీజ, ఆవుపాటి నాగ వెంకట కామాక్షి, గుడాల దుర్గ, వినుకొండ విజయలక్ష్మి, కోప్పడి గిరిజ, పడవల సత్యలక్ష్మితో పాటు 20 మందికి పైగా విద్యార్థినులు 9.0 పైగా సాధించారు. కళాశాల ఛైర్మన్ ఘంటసాల సూర్యనారాయణ, కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, అధ్యాపక అధ్యాపకేతర బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైసర్ రామచంద్రరెడ్డి, శిష్ట వెంకటేశ్వర్లు, కాసా జానకిరామ్, ప్రిన్సిపల్ పులపర్తి పుల్లరావు, శ్రీనివాస్, కేశవ, నాగేంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి - నరసాపురం

విద్యార్థులు క్రీస్తు బోధనలను అనుసరించాలని, తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ ఉన్నతస్థాయికి ఎదగాలని వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినమిల్లి సత్యనారాయణ అన్నారు. నర్సాపురం కస్టల్ ప్రాంగణంలో వైఎన్ కళాశాల ఐక్య విద్యార్థి క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు ప్రముఖ న్యాయవాది చదలవాడ జ్ఞాన ప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జ్ఞాన ప్రకాష్, సత్యనారాయణ, ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే మంచి మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్‌ఒడిలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు, ఏలూరు జిల్లా

E.P. 12/2021 in O.S. 34/2019

Between:

శ్రీ ఏనుగు వెంకట చైతన్యకుమార్ -డి.హెచ్.ఆర్

మరియు

శ్రీ ఆకుల కృష్ణమోహన్ -జె.డి.ఆర్.

పై నెంబరు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం దిగువ తెలిపిన JDR నకు చెందిన షెడ్యూలు స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట **ది. 05-01-2023వ తేదీ ఉదయం 10.30 ని॥** లగాయతు బహిరంగ వేలం వేయుదురు. కావున సదరు వేలంలో పాల్గొనదలచినవారు వారి యొక్క ఒరిజినల్ ఆధార్ కార్డులతో వేలం తేదీ ఉదయం 10.30 గం॥లకు హాజరవ్వగలరు.

షెడ్యూలు ఆస్తి వివరము

పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రారు, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, దక్షిణపు వీధిలో గల డోర్ నెం. 6ఎ-9-42 గా గల 100-00 చ॥గ॥లో ఉన్నటువంటి రెండు అంతస్తుల డాబా ఇల్లుకు హద్దులు.

తూర్పు: ఆకుల వీరవెంకట సత్యవతి గారి స్థలం.
దక్షిణం: సూరే హనుమంతరావు గారి స్థలం.
పడమర: రోడ్డు. **ఉత్తరం:** రోడ్డు.

DHR Value: Rs. 35,00,000/-

Ameena Value: Rs. 45,00,000/-

K.J.VIVASWANTA
Advocate, Eluru

వేలం ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 55/2016 in O.S.No. 125/2010

Between:

సత్తి రామారెడ్డి ...D.H.R

మరియు

మరడాని గోపాల కృష్ణ (డైడ్) అండ్ అదర్స్ ...J.D.R's

పైనెంబరు గల గ్రంధములో D.H.R. గారి డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈదిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు వారి సమక్షంలో బహిరంగముగా **ది.06-01-2023 తేదీన ఉదయం గం॥ 10:30 లగాయితూ వేలం వేయబడును.** కావలసిన వారు పాడుకొన వచ్చును. ఇ.సి. లావాదేవీలను అనుసరించి కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం.

SCHEDULE

A-Schedule (1st Item):

West Godavari District, Tadepalligudem Sub Registrar, and Tadepalligudem Municipality, Old 10th Ward present election ward 7th ward, 4th block, Tadepalligudem Town B.S.No. 111, Old Assessment No. 3341, New Assessment No. 1080000006 and D.No. 4-37-3/1,2 having extent of Sq. 204 yards in which western side 142 Sq. Yards, electrical service, water tap with all fixtures andexed the site including all easementary rights annexed to the above building with in the following boundaries: ***East:*** 56 (feet)-3 (inches) in which "B" Schedule No.1 of Plot. ***South:*** 22 (feet)-6 (inches) relating Devineni Sita Mahalaxmi site. ***West:*** 57 (feet)-3 (inches) Houses of Maradani Savitri. ***North:*** 22 (feet)-6 (inches) relating to Akkisetti Srinivasarao's site.

With in the above boundaries with all mines and minerals and easement rights etc., etc,

A-Schedule (2nd Item):

Ground Fkloor, 1st Floor & 2nd Floor constructed R.C.C. Building with Two pupations under ground floor as explained in to 1 item in A-Scheduled in respect of locations and other numbers etc., within these boundaries out of 142 Sq. yards site. ***East:*** 1st Item in B-Schedule. ***South:*** Site of Devineni Sita mahalaxmi. ***West:*** Houses of Msradani Savitri. ***North:*** Akkisetti Srinivasa rao's site.

With in the above boundaries an extent of 850 Sq. feet with two protions in ground floor with all electrical service no. 4838, water tap with all fixtures all easement rights annexed to the above building.

B-Schedule (1st Item):

West Godavari District, Tadepalligudem Sub Registrar, and Tadepalligudem Municipality, Old 10th Ward present election ward 7th ward, 4th block, Tadepalligudem Town B.S.No. 111, Old Assessment No. 3341, New Assessment No. 1080000006 and D.No. 4-37-3/1,2 having extent of Sq. 204 yards in which estern side 62 Sq. Yards, site in total extent 204 Sq. Yards, electrical service, water tap with all fixtures andexed the site including all easementary rights annexed to the above building with in the following boundaries: ***East:*** Municipall Road. ***South:*** Site of Devineni Sita Maha Lakshmi. ***West:*** 1st Item of site relating to A-Schedule. ***North:*** Coupond wall of Akkisetti Srinivasarao.

With in these boundaries 2/3 out of 62 Sq Yards site with all easement rights.

B-Schedule (2nd Item):

2-A) For the building under ground floor in the extent of 210 Sq. feet the boundaries are given below:

East: Open Free. ***South:*** -ditto-
West: -ditto- ***North:*** -ditto-

Within these boundaries with ad fixtures annexed the site including all easement rights annexed to the above building.

2-B) For the building under 2nd floor in the extent of 210 Sq. feet the boundaries are given below:

East: Open Free. ***South:*** -ditto-
West: -ditto- ***North:*** -ditto-

Within these boundaries with ad fixtures annexed the site including all easement rights annexed to the above building.

D.H.R. Value : Rs.7,00,000/-
Ammina Value : Rs.12,00,000/-

తోట వెంకటసత్యనారాయణ
తోట జగదీష్ కుమార్
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం
సెల్: 99482 43686

తాడేపల్లిగూడెం,
16-12-22.